సీఎం జగన్‌తోనే పేదలకు మేలు

- రాబోయేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే
- ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని



36వ డివిజన్‌లో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని



38వ డివిజన్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: రాష్ట్రంలో పేదవర్గాలకు మరోసారి మేలు జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని, ప్రజల ఆశీర్వాదంతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టడం ఖాయమని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలోని 36, 38 డివిజన్లలో వైఎస్సార్ సీపీ ముఖ్యకార్యకర్తలు, నేతలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 36వ డివిజన్ కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి, పార్టీ నాయకులు భీమవరపు సురేష్, మజ్జి కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. తొలుత పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ప్రతి కార్యకర్తకూ అండగా ఉండేందుకు భరోసా ఇస్తూ వారితో ఎమ్మెల్యే నాని మమేకమయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని, ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం సాగుతోందని, పేదలకు మంచి చేయటాన్ని ప్రతిపక్షాలు సహించటం లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకుంటే పేదలకు సంక్షేమ పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కరోనా వంటి కష్టకాలంలోనూ పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ఆదుకున్న సీఎం జగనన్నను మహిళలు, వృద్ధులు మరిచిపోలేదని చెప్పారు. ఏలూరు నియోజకవర్గంలోనే వేలాది మందికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు.

రైతులు, మహిళలను మోసం చేసిన చంద్రబాబు

చంద్రబాబు గత ఎన్నికల్లో 600లకు పైగా హామీలిచ్చి ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదని, రైతులు, మహిళలను అత్యంత దారుణంగా మోసం చేశారని ఎమ్మెల్యే నాని విమర్శించారు. ఏలూరు 38వ డివిజన్‌లో కార్పొరేటర్ తోట హేమమాధురి, పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షుడు తోట సుధీర్, పార్టీ నాయకులు తోట శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో నాని మాట్లాడారు. హామీలిస్తూ మోసం చేయటం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని నాని గుర్తుచేశారు. చంద్రబాబు మాటలు, హామీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశాల్లో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, పార్టీ నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, క్లస్టర్–3 పార్టీ అధ్యక్షుడు మంచెం మైబాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్ కత్తిరి రామ్మోహనరావు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలచారి, నగర యువజన విభాగం అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర, పార్టీ నాయకులు తోట అప్పారావు, యుగంధర్ ప్రసాద్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు దిరిశాల వరప్రసాదరావు, పార్టీ నేతలు ఉన్నారు.



సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ఎమ్మెల్యే ఆళ్ల నానిని కలిసిన రవికుమార్

ఏలూరు (టూటౌన్): చింతలపూడిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని పిలుపు నిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో చింతలపూడి నియోజకవర్గానికి చెందిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రవికుమార్ గురువారం ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. చింతలపూడి నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, అక్కడ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాని దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై నాని మాట్లాడుతూ చింతలపూడిలో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆదేశించారు. పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారిని నడిపించేందుకు ముందుంటానని భరోసా ఇచ్చారు. అతిత్వరలోనే చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.

బిషప్ జయరావుకు సత్కారం



బిషప్ జయరావును సత్కరిస్తున్న దళిత జేఏసీ నాయకులు

ఏలూరు (టూటౌన్): విశాఖ పట్టణంలోని విశాఖ అపోస్తుల అడ్మినిస్ట్రేటివ్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన ఏలూరు పీఠాధిపతి రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేరను శుక్రవారం జాతీయ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ఆధ్వర్యంలో దళిత జేఏసీ నాయకులు ఘనంగా సత్కరించారు. విశాఖపట్టణంలోని జ్ఞానపురం కేథడ్రల్ చర్చిలో జయరావును గజమాలతో సన్మానించారు.

సంతాపం

ఏలూరు (మెట్రో): సీనియర్ జర్నలిస్ట్ ఎల్‌వీ నాగకుమార్ ఆకస్మిక మృతి పట్ల జిల్లా పౌర సంబంధాధికారి ఆర్‌వీఎస్ రామచంద్రరావు, డివిజినల్ పౌర సంబంధాధికారి సీహెచ్ దుర్గాప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగకుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

ఎస్సై నాగేశ్వరరావుకు వీడ్కోలు



ఎస్సై నాగేశ్వరరావును సత్కరించిన ఎస్పీ మేరీ ప్రశాంతి, ఏఎస్పీ స్వరూపరాణి

ఏలూరు టౌన్ : ఏలూరు జిల్లా డీసీఆర్‌బీ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ చేసిన కొక్కనడ నాగేశ్వరరావును ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జిల్లా అదనపు ఎస్పీ జి.స్వరూపరాణి, పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. 1984లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో ప్రవేశించిన నాగేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్‌గా, ఏఎస్‌ఐగా, ఎస్సైగా పదోన్నతి పొందారు. పోలీస్ శాఖలో సివిల్, ఏసీబీ, ఇంటిలిజెన్స్, ఏపీ ట్రాన్స్‌కో, డీటీసీతో పాటు జిల్లాలోని పలు స్టేషన్లలో పనిచేశారు. 2009 ఉగాదికి సేవా పథకం, 2021లో ఉత్తమ సేవాపథకం అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 42 ఏళ్ల పాటు విధి నిర్వహణలో ఎలాంటి రిమార్కులు లేకుండా సేవలు అందించటం అభినందనీయమన్నారు. నాగేశ్వరరావు నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. నాగేశ్వరరావు పోలీస్ శాఖలో 1984లో కానిస్టేబుల్‌గా చేరారని, నాటి నుంచీ ఉత్తమ సేవలు అందించారని వివరించారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ ఎం సుబ్బారావు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

జూపూడిపై బురదచల్లడం తగదు



మాట్లాడుతున్న ప్రభాకరరావు, జాన్ స్కాండీ

ఏలూరు (టూటౌన్): ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకరరావుపై ఇటీవల కొందరు నాయకులు పనిగట్టుకుని బురద చల్లే ప్రయత్నం చేయడం తగదని రిటైర్డ్ ఏఎస్సై పాకా ప్రభాకరరావు, ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ ప్రతినిధి పులిదిండి జాన్ స్కాండీలు అన్నారు. స్థానిక నరసింహారావుపేటలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల మచిలీపట్నంలో కొందరు నాయకులు పనిగట్టుకుని జూపూడి ప్రభాకర్‌పై విమర్శలు చేయడం బాధాకరమని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఎంతో గౌరవించే వ్యక్తి జూపూడి అని, ఆయన ఇంటిలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి రోజూ అంబేడ్కర్ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. జూపూడిని విమర్శించే నాయకులు టీడీపీ హయాంలో పీతల సుజాత, రావెల కిషోర్ బాబులను మంత్రి వర్గం నుంచి తొలగించినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వినియోగించుకున్నప్పుడు మాట్లాడని గొంతుకలు జూపూడి ప్రభాకర్ విషయంలో పనిగట్టుకుని విషం చిమ్మడం తగదని హితవు పలికారు. ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం మాని దళిత బహుజనులంతా ఐక్యంగా ఒక తాటిపైకి వచ్చి బహుజన రాజ్య స్థాపన దిశగా పయనించాల్సిన అవసరం ఉందని వారు వివరించారు.

రామకోటి మహోత్సవాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : స్థానిక పేరయ్య కోనేరు ప్రాంగణంలో 92వ శ్రీ రామకోటి మహోత్సవాల్లో భాగంగా గురువారం విశేష పూజలు చేశారు. ఉదయం విశ్వశాంతి సమాజం సభ్యులచే మౌన ధ్యానం, భక్తి గీతాలాపన, హరేరామ సంకీర్తనలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నెల్లూరుకు చెందిన పరాయతం నారాయణాచార్యులు భాగవతార్ సతీ సుకన్య అనే అంశంపై నిర్వహించిన హరికథా కాలక్షేపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రాత్రి విజయవాడకు చెందిన మాధురి ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో గాయకుడు పీవీఏ ప్రసాద్ భక్తిగాన కచేరి నిర్వహించారు.

‘సమన్వయంతో ఎన్నికలకు సిద్ధమవుదాం’

నిడమర్రు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణు లంతా సమన్వయంతో కృషి చేయాలని ఆ పార్టీ స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషు అన్నారు. గురువారం బువ్వనపల్లి గ్రామంలో శేషు అతిథిగృహంలో బావాయిపాలెం గ్రామానికి చెందిన పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశం మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ గ్రామం నుంచి భారీగా పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో బావాయిపాలెం గ్రామానికి పార్టీ బాధ్యులుగా సంకు నాగ శేషును ఎమ్మెల్యే వాసుబాబు నియమించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నిడమర్రు బాధ్యుడు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి వాసుబాబు గెలుపుకు గ్రామాల వారీగా టీమ్‌లను సిద్ధం చేస్తున్నామన్నారు. పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ మాట్లాడారు.

కొల్లేరు గ్రామాల్లో జగన్‌తోనే అభివృద్ధి



రూ 1కోటి 90 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో పాటు మైక్రో ఫిల్టర్‌బెడ్లు వద్ద ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



రూ 40 లక్షలతో పూర్తి చేసిన మానూరు సీసీరోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఓటేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కోరారు. గురువారం ఆయన ఏలూరు రూరల్ గ్రామాల్లో రూ.2.43 కోట్లతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మహేశ్వరపురం వద్ద రూ.1.90 కోట్లతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌తో పాటు మైక్రో ఫిల్టర్ బెడ్లు, రూ.40 లక్షలతో పూర్తి చేసిన మానూరు సీసీ రోడ్డు, రూ.7 లక్షలతో కల్వర్ట్, మరో 6 లక్షలతో ఏర్పాటుచేసిన తాగునీరు బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానికులు రూ.30 లక్షలతో చేపట్టిన కల్యాణ మండపం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పెదయాగనమిల్లిలో రూ.38 లక్షలతో పూర్తిచేసిన సచివాలయం, రూ.21లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ క్లినిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ హయాంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పెద్ద ఎత్తున చేపట్టామని చెప్పారు. టీడీపీ హయాంలో కొల్లేరు గ్రామాల్లో అభివృద్ధి జాడే లేదని విమర్శించారు. నేడు కొల్లేరులోని ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైయినేజీ, తాగునీరు మౌలిక వసతులు కల్పించడంతో పాటు సచివాలయం, వైఎస్ఆర్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు రెండోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఎంపీపీ పెనుమత్స శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ మండల సరస్వతి, రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరెక్టర్ మండల కొండలరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్, శ్రీపర్రు సర్పంచ్ సైదు భాగ్యలక్ష్మి, సైదు వజ్రం, పెదయాగనమిల్లి సర్పంచ్ బలే నాగసులోచన, ఉపసర్పంచ్ సైదు విజయలక్ష్మి, బలే నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న అధికారులు

ఏలూరు రూరల్ : విద్యార్థి దశ నుంచే వ్యాపార మెళకువలు అలవర్చుకోవాలని ఏలూరు జిల్లా సైన్స్ అధికారి చౌదరి అన్నారు. గురువారం శనివారపుపేట జెడ్పీ పాఠశాలలో జిల్లా స్థాయి ఈఎండీపీ (వ్యవస్థాపక, మనస్తత్వ అభివృద్ధి ప్రోగ్రాం సైన్స్ ఎక్స్‌పో) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఉత్తమ వ్యాపార దక్షత లక్షణాలు అలవడతాయని చౌదరి అన్నారు. అందుకోసం పోటీ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు మొత్తంగా 106 ప్రాజెక్టులు సమర్పించారన్నారు. వీటిలో 10 ప్రాజెక్టులు ఎంపిక చేశామని, మొదటి స్థానంలో బొర్రపాలెం జెడ్పీ పాఠశాల, రెండోస్థానంలో రాచూరు పాఠశాల, మూడో స్థానంలో కేశవరం పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారని వివరించారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన వారిని సర్టిఫికెట్లు అందజేశామని, ఎంపిక ప్రక్రియలో హెచ్ఎం ప్రకాష్, జయశుభ ఉన్నారని తెలిపారు. కార్యక్రమాన్ని అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ రెడ్డి రామారావు, ఈఎండీపీ జిల్లా మేనేజర్ ఎం వెంకటరమణ పరివేక్షించారు.

మహిళా ఉద్యోగులపై ఫిర్యాదు

భీమడోలు: గుండుగొలను సొసైటీ కీలక పత్రాలను బయట వ్యక్తులకు అందిస్తున్న ఆ సొసైటీ ఇద్దరు ఎస్ఎంఆర్ మహిళా ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ నంద్యాల సుబ్బరాజు బుధవారం రాత్రి భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సొసైటీ ఏఎస్ఆర్ కార్యదర్శి తిరుమలశెట్టి వీరవేణి, అటెండర్ గరికిపాటి నాగమణి తన అనుమతి లేకుండా గతంలో సొసైటీ చైర్‌పర్సన్‌గా పని చేసి విచారణ ఎదుర్కొంటున్న వగ్వాల భాస్కర్‌కు కీలక సమాచారం చేరవేశారని తెలిపారు. వారి కదలికలు సీసీ పుటేజ్‌లో స్పష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్‌కు గుణపాఠం తప్పదు



రంగారావు

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనైతిక వ్యాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ లీగల్ సెల్ కోఆర్డినేటర్ బైగాని రంగారావు అన్నారు. ఫిబ్రవరి 28న తాడేపల్లిగూడెంలో జరిగినత జెండా సభలో పవన్ కల్యాణ్ సీఎం జగన్‌పై విచక్షణా రహితంగా చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. సీఎం జగన్ నవరత్న పథకాలతో ప్రజల హృదయాల్లో స్థానం ఏర్పరుచుకున్నారని వివరించారు. జగన్‌ను రెండో సారి ముఖ్యమంత్రి చేసేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అధిక ప్రాధాన్య ఇస్తూ, అణగారిన వర్గాలకూ శాసనసభలో ప్రాతినిధ్యం కలిగేటట్లు జగన్ చేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ తన పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లో ఘోరంగా ఓడిపోయారని, ఈ సారైనా గెలవడానికి ప్రయతి్నంచాలని, చంద్రబాబు నాయుడు చేతిలో మోసపోవద్దని సూచించారు.

అన్నివర్గాల ప్రజలకూ న్యాయం చేసిన జగన్



సీతంపేటలో రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: అన్ని వర్గాలకు న్యాయం చేసిన గొప్ప ప్రజానాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కొనియాడారు. గురువారం సీతంపేటలో గ్రామ సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత అధ్యక్షతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, సీతంపేట నుంచి ఈజీకే రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ప్రజల అవసరాలు పటిష్టమైన పాలనావ్యవస్థ, సేవ ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. చిన్న వయస్సులోనే రాష్ట్రమంతా తిరిగి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని ఇచ్చిన హామీలతో పాటు చెప్పని వాటిని అమలు చేసి దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నూరుశాతం అమలు చేస్తున్నట్టు చెప్పారు. సీతంపేట అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, గ్రామ సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోటిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	30
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	40
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	42
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	--
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	27

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	15
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	10
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	12
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	13
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	21
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	25
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	40	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	48	చామదుంపలు	64
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	05, 07, 10
బెండకాయలు	30	కంద	64
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	42
కాకర కాయలు	40-50	కీరా దోస	34
బీరకాయలు	28	ఫ్రెంచ్‌బీన్స్	74
కాలీఫ్లవర్	30	అల్లం	120
క్యాబేజీ	30	కొత్తిమీర (కట్ట)	18
క్యారెట్	24-28	పాలకూర	10
దొండకాయలు	30	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	24-28	గోంగూర	08
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	30	బఠాణి	--
అనపకాయ (1)	20-25	క్యాప్సికమ్	74
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	24